# ఆపరేషన్ చేయుత కార్యక్రమం ద్వారా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఆరు మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు

తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీసెప్టెంబర్, 18.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, మరియు 81 ,మరియు 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయుత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మరియు పోలీసు శాఖ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకుని నక్సలిజాన్ని వీడనాడి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ స్థాయిలలోని సభ్యులు కొత్తగూడెం జిల్లా పోలీసు వారి ముందుకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయుత కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం జనవరి 2025 నుండి 25 320 డివి సి ఎం ఎస్- 04, ఎ సి ఎం ఎస్ - 22, పి ఎం ఎస్ - 41, మలేషియా మెంబర్స్ - 120, ఆర్పిసి మెంబర్స్ - 35, డి ఏ కె ఎం ఎస్/కే ఏ ఎం ఎస్ ఎస్ - 47, సిఎన్ఎం మెంబర్స్ - 30, జి ఆర్ డి మెంబర్స్ - 21 సౌకర్యాలను పొందడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ సరెండర్ పాలసీకి అనుకూలంగా ఆపరేషన్ చేయుట ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నది, దీనిలో భాగంగా మావోయిస్టు కేంద్ర కమిటీ మహిళా సభ్యురాలు అయిన పోతుల పద్మావతి అలియాస్ కల్పన, అలియాస్ మైనక్క అలియాస్ సుజాత అక్క ది 13/ 9/ 2025 నా తెలంగాణ రాష్ట్ర డిజిపి గారి ముందు లొంగిపోవడం జరిగింది, పునరావాసంలో భాగంగా ఆమెకు తెలంగాణ ప్రభుత్వం



తరపున లొంగిపోయిన రోజునే 25 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాం.

తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఆదివాసుల అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారు, ఆదివాసీ ప్రాంతాలలో రోడ్లు ,పాఠశాలలు వైద్యశాలలు ,త్రాగునీరు ,మరియు విద్యుత్తు సౌకర్యాలు చాలా అభివృద్ధి చేయడం జరిగినది. ప్రతి మారుమూల గిరిజన ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్తు, మరియు వైద్య సౌకర్యాలు కల్పించడానికి పోలీసు శాఖ కృషి చేస్తున్నది.

ఆదివాసి ప్రజలకు విజ్ఞప్తి మీరు నమ్మకంతోను లేదా భయంతోనో




మావోయిస్టు పార్టీకి ఎంత సహకరించిన, మీ ఆదివాసి ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవు కేవలం ప్రజాస్వామ్య, ప్రభుత్వాల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుంది. అభివృద్ధితో కూడిన ప్రజల శాంతియుత జీవనం మా పోలీసుల నినాదం.

ఈరోజు లొంగిపోయిన ఆరు మంది మావోయిస్టులో గల సభ్యులకు తక్షణ సహాయంగా ప్రతి ఒక్కరికి 25వేల రూపాయల చొప్పున మొత్తం నగదు రూపాయలు 1లక్ష ,50 వేలు ఇవ్వడం జరుగుతుంది. తదుపరి వారి ర్యాంకుల వారిగా మిగతా నగదును ఆధార్ కార్డులు, మరియు బ్యాంకు అకౌంట్స్ వచ్చిన తరువాత వారి బ్యాంకు ఖాతాలలో మిగతా మొత్తము చెక్కుల రూపంలో జమ చేయబడును.

# భద్రాచల గ్రంథాలయం లో యువత మాదకద్రవ్యాలకు బానిస కావద్దు అవగాహన సదస్సు భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ సింగ్.



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం. సెప్టెంబర్, 18. భద్రాచలంలో ప్రధాన సమస్య అయిన గంజాయి మరియు మత్తు పదార్థాలు వల్ల చిత్తయిపోతున్న యువత గురించి భద్రాచలం ఎస్పి విక్రాంత్ సింగ్,ఇమంది నాగేశ్వరరావు మాట్లాడా రు. విద్యార్థులందరికీ స్కూలు మరియు కాలేజీలలో అవగాహన సదస్సులు, వ్యాసరచన పోటీలు, స్పీచ్ లు వంటి కార్యక్రమాలు పెట్టడం వల్ల అందరికీ మంచి అవగాహన పెంపొందించవచ్చు అని మాట్లాడడం జరిగింది.
ఈ కార్యక్రమానికి నిర్వహించిన లైబ్రేరియన్ జానీ , వి 5 రిపోర్టర్ వెంకటేష్ , మరియు,లైబ్రరీలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం





తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 18 ఆరోగ్య మహిళ శక్తివంతమైన కార్యక్రమం సందర్భంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు పట్టణ మరియు మండలము లోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా మణులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ శారద మేడం గారు చే హెల్త్ చెకప్ నిర్వహించి వారికి తగిన మందులు ఇవ్వడం జరిగింది. అలాగే చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది, దగ్గు, ఆయాసం ఉన్నవారికి ఎక్స్ రే ద్వారా క్షయ వ్యాధినీ గుర్తించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్స్ లీలమ్మ, పార్వతి, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, %ూచీవీ% శారదా మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆల్ ఇండియా ఆర్చరీ కి అర్హత సాధించిన ఆనంద్, అశ్విత్ కు శుభాకాంక్షలు ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టశంకరయ్య ( స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ భద్రాచలం మరియు ఖమ్మం



తొలి సమయం డెస్క్ హైదరాబాద్ సెప్టెంబర్ 18: ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీలలో ఆర్చర్ క్రీడలో పాల్గొనడానికి అర్హత సాధించిన ఆనంద్, అశ్విత్ లకు ఖమ్మం జిల్లా అసోసియేషన్ సెక్రటరి, మరియు ఖమ్మం డిస్ట్రిక్ట్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య ఓ ప్రెస్ నోట్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పంజాబ్ గురు కాశీ విశ్వవిద్యాలయం లో ఆల్ ఇండియా యూనివర్సిటీ ఆర్చరీ క్రీడలు అక్టోబర్ 13 నుండి 14 జరుగనున్నాయి,ఈ పోటీల్లో పాల్గొనడానికి కాకతీయ యూనివార్సిటీ కి చెందిన అశ్విత్ మరియు అనంద్ అరుదైన అవకాశం ఒచ్చింది అన్నారు.

# సమాజ సేవలో డాక్టరేట్ మరియు గిడుగు రామ్మూర్తి అవార్డు పొందిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 18ఐక్యవేదిక అధ్యక్షుడు %ంతీ% సతీష్ యాదవ్ ని బహుజన సమాజవాది పార్టీ, విజ్ఞాన దర్శిని సభ్యులు, పానగల్ మండల సామాజిక సేవ సభ్యులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బంజారా విద్యార్థి సంఘం, ఆప్తులు మిత్రులు పెద్ద ఎత్తున విడివిడిగా ఘనంగా సన్మానించడం జరిగింది.
. వనపర్తి లో దశలవారీగా.. ఇంత పెద్ద ఎత్తున కదిలి వచ్చి సతీష్ యాదవ్ కు సన్మానాలు జరగడం ఒక అద్భుతమని , సతీష్ యాదవ్ వ్యక్తి గా కనపడటం లేదని.... అఖిలపక్ష ఐక్యవేదిక అనే శక్తిగా... వనపర్తి ప్రజా గొంతుకగా.... భావిస్తూ సన్మానాలు చేయడం జరుగుతుందని అభినందనలు తెలుపుతూ సన్మానాలు చేసిన ప్రముఖులు తెలిపారు. . బహుజన సమాజ వాది పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్ల స్వామి గారు, అసెంబ్లీ ఇన్చార్జ్ మండ్ల మైబూస్ వాల్మీకి, గుడిసె రాంబాబు, గంధం భరత్, ఎర్రం భరత్, గుడిసె ధర్మన్న, గూడెం విజయ్, అశోక్ సామ్రాట్, కార్తీక్ తదితరులులి, విజ్ఞాన దర్శిని, పానుగల్ సామాజిక కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లి ఆదం రాజ్ , ఆకుతోట శ్రీధర్



శెట్టి, న్యూ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ వీరపాగ మద్దిలెట్టీ, రావుస్ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ గౌడ్, విజ్ఞాన దర్శిని జిల్లా కార్యదర్శి మంద ప్రశాంత్, మండల బీఎస్పీ కార్యదర్శి లక్ష్మణ్ . బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ నాయకత్వంలో వనపర్తి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్, గాయత్రి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధినేత టీ.పి కృష్ణయ్య, రియల్టర్ ఎర్ర బీరయ్య,



కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బీసీ జే.ఏ.సీ జిల్లా కార్యదర్శి బాలరాజు. మాజీ ఎక్సైజ్ ఈ ఎస్ ఐ భగవంతు గౌడ్ ఆధ్వర్యంలో రియల్టర్లు గాడిద బాలస్వామి, బాలరాజు,నాగేంద్రం,రాము,అశోక్, బక్క బాలస్వామి, నాగరాజు మిత్రులు బంధువుల నుండి 30 వార్డ్ కృష్ణయ్య గౌడ్ దంపతులు, కొత్తకోట దేశి ఆశన్న దంపతులు, దేశి తిరుపతయ్య తదితరులు పెద్ద ఎత్తున సన్మానం చేయడం జరిగింది.

# కస్తూర్బాలో బియ్యం దందా..!

**విద్య లయంలోనే దొంగతనమా..?**

**విద్యార్థుల కోటాలో**

**5 క్వింటాళ్లు బియ్యం పక్కదారి..!**

**అసలు సూత్రధారులు బయటపెట్టాలంటూ ప్రజల డిమాండ్..!**

**విచారణ పేరుతో ముసుగు, చిన్న సిబ్బందిపై నేరం మోపే ప్రయత్నమా..?**

తొలిసమయం, గూడూరు :ప్రభుత్వం విద్యార్థులకు ఉత్తమ విద్య, నాణ్యమైన భోజన వసతులు అందించాలనుకుంటే... కొందరు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం ఆ పిల్లల పొట్టలోనికి వెళ్లాల్సిన అన్నాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు



మండలం బ్రహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోటాకు కేటాయించిన ఐదు క్వింటాళ్ల బియ్యం అక్రమంగా బయటకు వెళ్ళింది. స్థానికులు గమనించి ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి బియ్యాన్ని సీజ్ చేశారు. విచారణలో అది కస్తూర్బా పాఠశాల బియ్యమేనని తేలింది. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరింది. గురువారం జీసీడివో విజయకుమారి, ఎంఈఓ రవికుమార్, ఎంపీవో సత్యనారాయణ పరిశీలన చేసి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

అసలు సూత్రధారులు ఎవరూ..?
అయితే ఈ కేసులో చిన్న సిబ్బందిని బలిచేసి చేసిన దొంగలని కాపాడే ప్రయత్నం జరుగుతోందని గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇంచార్జ్‌కి తెలియకుండా బియ్యం బయటకు ఎలా వెళుతుంది..? పెద్దల అనుమతి లేకుండా ఎవరు రిస్క్ తీసుకుంటార..? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.
విచారణపై కూడా సందేహాలే..!
విచారణ అధికారులు వ్యవహరిస్తున్న తీరు కూడా అనుమానాలకు తావిస్తోంది. పెద్దలపై నేరాన్ని మోపకుండా, "ఆ సమయంలో అధికారి అక్కడ లేరు" అన్న వాక్యాన్ని నివేదికలో చేర్చారని సమాచారం. దీంతో అసలు నేరస్థులు కాపాడబడి, కింది సిబ్బంది మీదే భారం మోపుతున్నారని చర్చ సాగుతోంది.
గ్రామస్తుల హెచ్చరిక..!
విద్య లయంలోనే ఇలాంటివి చేస్తే%ౌ% ఇక విద్యార్థులకు ఏమి చదువు చెప్తారు..? అంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు. విద్యార్థుల కు వచ్చినా బియ్యని దొంగిలించడం మామూలు తప్పిదం కాదని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు.

# కొత్తకోట ఎమ్మార్వో ఆఫీస్ లో ఏసీబీ దాడులు ఫోన్ పే ద్వారా 40 వేలు లంచం తీసుకుంటూ పట్టు బడ్డా రి సర్వేయర్ ...



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 18. లంచం తీసుకుంటూ మరో ఇద్దరు అధికారులు ఏసీబీ చిక్కారు. కొత్తకోట మండలం నీర్వేన్ గ్రామానికి చెందిన ఓ రైతు ఇనాం భూముల ఓఆర్సీ కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేసుకున్నాడు. ఆర్డీఓ అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని కొత్తకోట తహసీల్దార్ కు పంపారు. ఆర్డీవో ఆదేశాల మేరకు తహసీల్దార్ ఇనాం భూములకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఎంఆర్ఐ వాసు, డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డికి బాధ్యత అప్పగించారు. ఈ మేరకు వీరిరువురు సదరు రైతు నుండి రూ.40 వేలు ఇస్తే నివేదికను అనుకూలంగా ఇస్తామని చెప్పారు. అన్ని డబ్బులు ఇవ్వలేను అని పదేపదే చెప్పినప్పటికీ అధికారులు వినలేదు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు లంచం కోసం ఎంఆర్ఐ వాసు, డిప్యూటీ సర్వేయర్ నవీన్ రెడ్డి డిమాండు చేసినట్లు ఆధారాలను సేకరించి మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం లింగస్వామి, జిలాని, కిషన్ నాయక్, తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి ఇరువురి అధికారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని అవినీతి అధికారులను శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు డీఎస్పీ బాలకృష్ణ గారు తెలిపారు.

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 18 హైదరాబాద్ కి చెందిన కీ" శే" నారప రాజు వేణు గోపాల రావు గారు గత పది రోజుల క్రితం ఆకస్మికంగా మరణించడం జరిగింది. నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు.

# వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, CMRF లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 18. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని తేదీ 18/9/25 గురువారం రోజు కళ్యాణ లక్ష్మి, %జవీ=ఖీ% లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు.మాజీ కౌన్సిలర్ చుక్క రాజు లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగిందికార్యక్రమంలో యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య. %=ు% కిరణ్. గోకం ప్రేమ్ నాయకులు పాల్గొన్నారు

